# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం । 19 । జూన్ । 2023 । పేజీలు : 6




## మానిక్ రావ్ ఠాక్రేను మర్యాదపూర్వకంగా కలిసిన కొండేటి మల్లయ్య



**నకిరేకల్, జూన్ 18,(మనం న్యూస్):** సీఎల్పీ నేత బట్టి విక్రమార్క నిర్వహిస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు సంఘీభావం తెలపడానికి నల్లగొండ నియోజకవర్గం చందనపల్లికి వచ్చిన మాణిక్ రావ్ ఠాక్రేను కలిసి శాలువాతో, పార్టీ కండువాలతో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి కొండేటి మల్లయ్య.అనంతరం ఠాక్రేతో కలిసి మీడియా సమావేశానికి హాజరైనరు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, టీపీసీసీ డెలికేట్ సుంకరబోయిన నర్సింహ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, యాస కర్ణాకర్ రెడ్డి, పాశం నరేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కంకర రోడ్డుపై కష్టాలు తీరేదెన్నడో..!



- పూర్తికాని మాల్-మర్రిగూడ బీటీ రహదారి నిర్మాణ పనులు
- ప్రమాదాలకు నిలయంగా మారిన కంకర రోడ్డు
- దుమ్ము ధూళితో స్థానికులకు తప్పని తిప్పలు
- నిర్లక్ష్యపు నీడలో అధికారులు

**చింతపల్లి జూన్ 18(మనం న్యూస్):**

నల్గొండ, రంగారెడ్డి జిల్లా సరిహద్దు ప్రాంతంలోని యాచారం మండలం మాల్ కలిపే కంకర రోడ్డు అవస్థలకు నిలయంగా మారింది. రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించి ఏడాదిన్నర కావస్తున్న కంకర రోడ్డు పనులు పూర్తి చేయడంలో అర్అండ్బీ, గుత్తేదారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రూ.కోటీ 90 లక్షల నిధులతో రెండు కీలోమీటర్ల మేరకు సాగర్–హైదరాబాద్ నుంచి పాత్ మాల్ మీదుగా ఉన్న రోడ్డును బాగు చేయడానికి పనులు ప్రారంభించారు. రోడ్డుపై పాత బీటీ తొలగించి ఇష్టారాజ్యంగా తవ్వి కంకర పోసి పనులు నిలిపివేశారు. రోడ్డుపై వేసిన కంకరను పూర్తి స్థాయిలో రోడ్డు రోలర్ ద్వారా తొక్కించకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రధానంగా కంకరను రోలర్‌తో తొక్కించకపోవడం వల్ల రంగారెడ్డి జిల్లా మాల్‌కు చెందిన విజయ్ మూడున్నర నెలల క్రితం బైక్ స్కిడ్ కావడంతో ఒక్కసారిగా కింద పడ్డాడు. సమయంలో అతని మీదుగా టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించి తీసుకెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తిరుగండ్లపల్లికీ చెందిన మల్లయ్య అనే వ్యక్తి బైక్ స్కిడ్ కిందపడ్డాడు. తీవ్ర గాయాలయ్యాయి. ఇలాంటి ఘటనలు నిత్యం చోటు చేసుకుంటున్న అధికారులు చొరవ తీసుకోని పనులు చేపట్టడం లేదు. కంకర రోడ్డుపై నుంచి వాహనాలు వెళ్లినప్పుడు విపరీతంగా దుమ్ము ధూళీ లేచి నివాసం ఉన్న ఉంటున్న వారి ఇండ్లలో పడటం ద్వారా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరూ అనారోగ్యం పాలవుతున్నారు. ఇళ్లలోకీ వస్తున్న డస్ట్ కారణంగా కనీసం భోజనం కూడా చేయలేకపోతున్నారు. ఇటీవల్ల పోలిశెట్టి వెంకటయ్య డస్ట్ కారణంగా మృతి చెందాడు. ఆర్అండ్బీఅధికారులు నిధులు మంజూరైన పనులు చేపట్టకపోవడం వాహనాదారులకు పెను శాపంగా మారింది. రహదారినిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని..

2లో...

## లక్ష్యం వైపు దృష్టి సారించాలి..!

**టీమిండియా అండర్ 19 వైస్ కెప్టెన్ షేక్ రషీద్**




**మిర్యాలగూడ, జూన్ 18 (మనం న్యూస్):** ఎన్ని అడ్డంకులు ఎదురైనా వాటిని అధిగమిస్తూ అనుకున్న లక్ష్యం చేరుకునేల దృష్టి సారించాలని టీమిండియా అండర్19 వైస్ కెప్టెన్ షేక్ రషీద్ అన్నారు.ఆదివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు లో గల క్లియో స్పోర్ట్ స్టేడియాన్ని సందర్శించారు.అక్కడే క్రికెట్ సాధన చేస్తున్న జూనియర్ క్రీడాకారులతో ముచ్చటించారు.పేద కుటుంబంలో పుట్టిన తాను టీమిండియా అండర్ 19 వైస్ కెప్టెన్ స్థాయికి చేరుకునేందుకు తన పేరెంట్స్ బలిషావలి జ్యోతి దంపతులు ఎంతగానో శ్రమించారన్నారు.ఏ రంగంలో నైన సక్సెస్ సాధించేందుకు స్పష్టమైన ప్రణాళిక పట్టుదలతో కూడిన ఆచరణ ప్రతికూల పరిస్థితులను తట్టుకునే ఆత్మవిశ్వాసం అవసరమన్నారు.కాగా ఇక్కడి క్రీడాకారులు సందేహాలను నివృత్తి చేసుకున్నారు.కాగా టీమిండియా అండర్19 వైస్ కెప్టెన్ ను ఇక్కడి క్లియో స్పోర్ట్ స్టేడియం నిర్వాహకులు ఏచూరి శ్రీ హర్ష, కావలి వెంకన్న,మార బోయిన రామకృష్ణ ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనలో టీపీసీసీ, ప్రస్తుత సీఎల్పీ పాత్ర ఏమి లేదు..!

- భట్టివిక్రమార్క యాత్రకు ప్రజల నుంచి స్పందనే లేదు..!
- ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ 90 శాతం కంప్లీట్ చేసినం..
- 80 వేల ఎకరాలు సాగయ్యేందుకు డిండి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినం..!
- సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో సమగ్రాభివృద్ధి..!
- శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

**మిర్యాలగూడ, జూన్ 18 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సాధనలో టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, పార్టీ సీఎల్పీ నేత భట్టి విక్రమార్కల పాత్ర ఏమి లేదు, తాను పార్లమెంట్ సాక్షిగా పోరాటం చేశానని నాడు వీరంతా పదవుల కోసం నోరుమెదపలేదని తనకు పదవులు ప్రధానం కాదని తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకే పనిచేసినమని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు తో కలిసి ఆయన మాట్లాడారు.ఎంపీగా తాను కేంద్రియ విద్యాలయాలు, జాతీయ రహదారులను సాధించామన్నారు.ఎంపీ ఉత్తమ్ ఈ నాలుగేళ్లలో ఏం నిధులు తెచ్చిండు ఏంటన్నది ప్రజలకు వెల్లడించే ధైర్యముందా అని ప్రశ్నించారు.గమ్యం, గమనం లేని కాంగ్రెస్ పార్టీ నేతలు పోటీలు పడి పాదయాత్రలను చేస్తుండ్రన్నారు.భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుంచి స్పందనే లేదన్నారు.ప్రత్యేక రాష్ట్రంలో జిల్లాలో ప్రధానమైన సాగునీటి ప్రాజెక్టులకు డిండి, ఎస్ఎల్బీసీ సహా ఇతర ప్రాజెక్టకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయగా మరి కొన్ని ప్రాజెక్ట పనులు వేగంగా నడుస్తున్నాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కేవలం కాల్వలు తవ్వి కోట్ల రూపాయాలను దుర్వినియోగం చేసిండ్రన్నారు.బీజేపీ నేత విద్యాసాగర్ రావు హైద్రాబాద్ దేశానికి రెండవ రాజధాని అనడం సరైంది కాదన్నారు.జిల్లాలో 12 స్థానాలను గెలుస్తామని కాంగ్రెస్ పార్టీ పగటి కలలు కంటుందన్నారు.కోమటి రెడ్డి వెంకట్రెడ్డి మతిస్థిమితం లేని లీడర్ అన్నారు.మునుగోడు ఎన్నికల్లో ఆయన ఏ పార్టీలో ఉండి ఏ పార్టీకి ఓటు వేయమన్నారో అన్న విషయం ప్రజలందరూ గుర్తించారన్నారు.తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలన చేస్తుండన్నారు.ఈ సమావేశంలో మిర్యాలగూడ,రైతు ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి,మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్,రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులున్నారు.



# ప్రతి పల్లెకు క్లీన్ డ్రింకింగ్ వాటర్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ..!

## శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి..! ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు



**మిర్యాలగూడ, జూన్ 18 (మనం న్యూస్) :** ప్రతి పల్లెకు క్లీన్ డ్రింకింగ్ వాటర్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ అవంతీపురం మిషన్ భగీరథ ట్రీట్ మెంట్ ప్లాంట్ లో మంచినీళ్ల పండుగ వేడుకకు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావుతో కలిసి చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారుఈ సందర్భంగా ట్రీట్ మెంట్ ప్లాంట్ కేంద్రం సందర్శించారు.వాటర్ ట్రీట్ మెంట్ తీరుతో పాటు టౌన్,రూరల్ కు ఎన్ని లీటర్ల నీరు సరఫరా చేస్తున్నారు.ఇతర విషయాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం జరిగిన సభలో గుత్తా సుఖేందర్ రెడ్డి,నల్లమోతు భాస్కరరావు కలిసి మాట్లాడారు.సీఎం కేసీఆర్ నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ నుంచి మిషన్ భగీరథ తో విముక్తి కలిగించారన్నారు. మిషన్ భగీరథ పథకం కింద లక్షల కిలోమీటర్లు పైపులు వేసి,ఫిల్టర్ బెడ్స్ కట్టించి, ట్రీట్మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేసి తాగునీరు అందిస్తున్నారన్నరు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు,అంగన్వాడీలు,ప్రభుత్వ సంస్థలకు నల్లా కనెక్షనుల ఇచ్చామని చెప్పారు.2019లో మిషన్ భగీరథ పథకానికి నేషనల్ వాటర్ కమిషన్ అవార్డు కింద ప్రథమ బహుమతి దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో రైతు ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి,మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్,రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఎంపిపి నూకల సరళ హనుమంతు రెడ్డి,మాజీ ఏ ఎమ్ సి చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, జెడ్పిటిసి అంగోతు లలిత హతిరాం,యూసఫ్,జొన్నలగడ్డ రంగారెడ్డి, మట్టపల్లి సైదులు యాదవ్, గడగోజు ఏడుకొండలు,ఆర్డీవో చెన్నయ్య మరియు మిషన్ భగీరథ అధికారులు ఉన్నారు.

# జిల్లా అభివృద్ధికి చర్చకు సిద్ధం

## ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్




**హాలియా, జూన్ 18(మనం న్యూస్) :** ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధిపై చర్చకు సిద్ధమని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్.దశాబ్ది ఉత్సవాల్లో తెలంగాణ ప్రజలకు సీఎం కేసీఆర్ పై వస్తున్న ఆదరణను చూసి ప్రతిపక్షాలకు కళ్ళల్లో మంటలు మండుతున్నాయని, ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికి జైలు శిక్ష అనుభవించిన రేవంత్ రెడ్డి కూడా తెలంగాణ ప్రభుత్వాన్ని విమర్శిస్తే ప్రజలు నవ్వుకుంటున్నారని, ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ హయాంలో నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ భూతానికి ఎంతో మంది బలయ్యారని సీఎం కేసీఆర్ గారి పాలనలో ఫ్లోరైడ్ రహిత జిల్లాగా కేంద్రమే సర్టిఫికెట్ ఇచ్చిందన్న విషయాన్ని మరువద్దంటూ ప్రతిపక్ష నాయకులకు చురకలంటించారు ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపాలిటీ చైర్ పర్సన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, మరియు సర్పంచులు, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ దాడుల అనంతరం భువనగిరికి వచ్చిన
# ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు

**భువనగిరి, జూన్ 18 (మనం న్యూస్):** ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పై మూడు రోజులపాటు జరిగిన ఐటీ సోదాల అనంతరం భువనగిరి నియోజకవర్గ కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యేకు పార్టీ ప్రజాప్రతినిధులు శ్రేణులు ఘనస్వాగతం పలికారు. మద్దతుగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. హైదరాబాదు నుండి బయలుదేరిన ఎమ్మెల్యే బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రి వద్దకు చేరుకోగానే పోచంపల్లి మండల్ బీబీనగర్ మండల్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు స్వాగతం పలికే అక్కడినుండి జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అక్కడినుండి భువనగిరి పట్టణానికి చేరుకొని మాస్ కుంట ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భువనగిరి, వలిగొండ మండలాల, పట్టణ నాయకులు కార్యకర్తలు వందల సంఖ్యలో మదర్ డెయిరీ చిల్లింగ్ స్టేషన్ వద్దకు తరలి వచ్చి ఎమ్మెల్యే కు పూలమాలలతో మంగళ హారతులతో జనం నీరాజనం పట్టారు. మదర్ డయిరీ నుండి ప్రారంభమైన ర్యాలీ మెయిన్ రోడ్డు మీదుగా ప్రిన్స్ చౌరస్తా వద్దకు చేరుకోగానే కౌన్సిలర్ అజీముద్దీన్ ఆధ్వర్యంలో కార్యకర్తలు క్రేన్ సహకారంతో అతిపెద్ద పూలదండను మేళ తాళాలతో వాయిద్యాల మధ్య ఎమ్మెల్యేకు వేశారు. అక్కడి నుండి ర్యాలీ క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నది. అక్కడ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ మూడురోజులుగా తన నివాసం పై ఐటీ దాడులు నిర్వహించి దస్తా వేజులు పరిశీలించారని ఐటి అధికారులకు అన్ని రకాలుగా సహకరిచానని తెలిపారు. బంధువుల ఇళ్లలో కీలక దస్తావేజులు స్వాధీనం అంటూ టీవీ ఛానెళ్లలో వచ్చిన స్క్రోలింగు లో నిజం లేదన్నారు. సౌతాఫ్రికాలో మైనింగ్ లు ఉన్నాయంటూ దుష్ప్రచారాలు తగదన్నారు. తనకు ఉన్నది ఒకటే వ్యాపారం రియల్ ఎస్టేట్ అని . కేంద్ర ప్రభుత్వం తనపై కావాలనే దాడులు నిర్వహించి నాకున్న ప్రజారాధనపై దెబ్బ తీయాలనే కుట్ర చేసిందని ఆరోపించారు.నిస్వార్థపరుడని నన్ను నమ్మి ప్రజలు రెండు పర్యాయాలు గెలిపించారని నామీద అనవసరంగా బురద జల్లితే నియోజకవర్గ ప్రజలు సహించరని దానికి నిదర్శనమే ఈరోజు భారీ ర్యాలీ కి తరలివచ్చిన వందలాదిమంది కార్యకర్తలు అభిమానులే నని అన్నారు. నాపై నమ్మకంతో పెద్ద ఎత్తున కదలి వచ్చి తనకు మద్దతు తెలిపిన నియోజకవర్గ నాయకులకు కార్యకర్తలకు, అభిమానులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.



## కంకర రోడ్డుపై కష్టాలు తీరేదెన్నడో..!

(మొదటి పేజీ తరువాయి)

మర్రిగూడ, యాచారం మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులకు రంగారెడ్డి, నల్గొండ జిల్లా అధికారులకు పలు సార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయింది. ఈ రహదారి గుండానిత్యం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు అధికారులు వెళ్తున్న రోడ్డు గురించి పట్టించుకోనే వారు ఎవరూ లేకపోయారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు ఆటోడ్రైవర్లతో పాటు స్థానికులు, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షుడు సైతం రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. అధికారులునిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.

**......కంకర రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి:**
**పడకంటి కవిత, శేఖర్ గౌడ్**
**( మాల్ సర్పంచి)**



కంకర రోడ్డు నిర్మాణ పనులు సత్వరమే పూర్తి చేయాలి. పనులు చేపట్టకపోవడం వల్ల ఎంతో మంది అమయాకప్రజలు ప్రాణాలు పోవాల్సిన పరిస్థితి నెలకొంది. క్షేత్రస్థాయిలో అధికారులు పట్టించుకోని రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి సమస్య పరిష్కారించాలి.

## జేఈఈ మెయిన్స్ లో ఉత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థి



**నాగార్జునసాగర్, జూన్ 18 (మనం న్యూస్) :** జేఈఈ (మెయిన్స్) ఫలితాల్లో స్థానిక జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల కళాశాల విద్యార్థి ఎం గణేష్ జాతీయ స్థాయిలో జేఈఈ (మెయిన్స్) ఫలితాల్లో అన్ని కేటగిరిల్లో ఉత్తమ ర్యాంకు సాధించాడు జాతీయ స్థాయిలో సాధించిన ర్యాంకు పట్ల కళాశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్ మాట్లాడుతూ విద్యార్థి షెడ్యూల్ ట్రైబ్ కు సంబంధించిన కేటగిరిలో జాతీయస్థాయిలో 1364 ర్యాంకు సాధించటం కళాశాలకే గర్వకారణమని భవిష్యత్తులో మరిన్ని అవరోధాలు అధిగమించి ఉత్తమ ప్రతిభ కనబరచాలని ప్రిన్సిపల్ రజనీకాంత్ కోరారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థిని అభినందించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన బిఆర్ఎస్ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్



**ఆత్మకూరు(ఎం), జూన్ 18 (మనం న్యూస్):** ఆత్మకూర్ మండలం పారుపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులైన పట్టురి సోమయ్యకు రూ.35,000 విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ప్రభుత్వ విప్ ,ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పేద ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి సంజీవినిల ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి గ్రామ సర్పంచ్ లాగ్గాని రమేష్ గౌడ్, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ కోరే బిక్షపతి ,రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, ఉప సర్పంచ్ ఐలేని నర్సిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు లాగ్గాని రంగయ్య, వార్డు సభ్యులు రంగయ్య, సరస్వతి వెంకట్ చారి, బిఆర్ఎస్ నాయకులు రామిరెడ్డి, శ్రీశైలం, మహేష్, యాదయ్య, ప్రభాకర్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో తుంగతుర్తి నుంచి పోటీ చేస్తా

--ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి
--జాతీయ పార్టీ నుంచే పోటీలో ఉంటా
--22న ఏ పార్టీలో ఎప్పుడు చేరేది ప్రకటిస్తాం
-- మోత్కూరులో విలేకరులతో చిట్ చాట్



**మోత్కూరు, జూన్ 18(మనం న్యూస్) :** రానున్న ఎన్నికల్లో తుంగతుర్తి నుంచి పోటీ చేస్తానని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. ఆదివారం మోత్కూరు వచ్చిన ఆయన విలేకరులతో చిట్ చాట్ చేశారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితోనే తన పయనమని, ఆయనతోనే జాతీయ పార్టీలో చేరతామని, నాలుగైదు రోజుల్లో ఏ పార్టీలో ఎప్పుడు చేరేది ప్రకటిస్తామన్నారు. జాతీయ పార్టీ అంటే కాంగ్రెస్ లో చేరతారా అని విలేకరులు ప్రశ్నించగా మీరనుకునే పార్టీలోనే చేరతామన్నారు. తుంగతుర్తి నుంచే ఎందుకు పోటీ చేయాలనుకుంటున్నారని ప్రశ్నించగా తాను తుంగతుర్తి, కంటోన్మెంట్, చేవెళ్ల, స్టేషన్ ఘనపూర్ స్థానాల్లో ఒక స్థానం నుంచి పోటీ చేయాలనుకోగా తుంగతుర్తి నుంచే గెలుపు అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని, దాంతోనే తుంగతుర్తి నుంచి పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నట్టు తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో తనకు మంచి పరిచయాలు ఉన్నాయని, ఇక్కడ మా పిడమర్తి వాళ్లే ఎక్కువగా ఉన్నారన్నారు. పార్టీలో చేరే వారందరికీ టికెట్లు ఇవ్వమని, సర్వే ఆధారంగా గెలుపు అవకాశాలు ఉన్నవారికే టికెట్లు ఇస్తామంటున్నారని, సర్వేలో నాపేరు వస్తేనే టికెట్ అడుగుతానన్నారు. తుంగతుర్తిలో కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తే దామోదర్ రెడ్డి, ఎంపీ వెంకట్ రెడ్డి మద్దతు కోరతానన్నారు. తుంగతుర్తిలో లోకల్, నాన్ లోకల్ అన్న చర్చ జరుగుతుంది అని అడగ్గా స్థానికుడు, కులం ఏమిటని, తెలంగాణ తెచ్చిన ఉద్యమ కారునిగా అవి నాకు వర్తించవన్నారు. తెలంగాణ తెచ్చిన దాంట్లో కేసీఆర్ ఎంతగా కొట్లాడారో నేను కూడా అంతే కొట్లాడానని, జనానికి కేసీఆర్ నాయకత్వం వహిస్తే, విద్యార్థులకు తాను నాయకత్వం వహించానన్నారు. తుంగతుర్తి నుంచి పోటీ చేస్తే ఎమ్మెల్యే కిశోర్ కుమారును ఏ విధంగా ఎదుర్కొంటారని ప్రశ్నించగా కేసీఆర్ తో నాకు పోటీ అని, మధ్యలో కిషోర్ లాంటి చిన్నచిన్న వాళ్లను పట్టించుకోనని సమాధానమిచ్చారు. తుంగతుర్తి ప్రజలకు మీరు ఏం చెప్పాలనుకుంటున్నారని అడగ్గా కొట్లాటలు, దాడులు ఉండవని, ప్రశాంత వాతావరణం నెలకొల్పుతానని, ఎవరి పని వారు చేసుకోవాలని, ఒకరి జీవితంలో మరొకరు వేలు పెట్టకుండా ఎవరి బతుకు వారు బతికేలా ప్రశాంత వాతావరణం తీసుకొస్తానన్నారు. తెలంగాణ సమాజం మార్పు కోరుకుంటుందని, సీఎం కేసీఆర్ ఉద్యమ కారులను వదిలిపెట్టి తెలంగాణ వద్దన్న వాళ్లను తెచ్చిపెట్టుకున్నారన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, ఉద్యమకారులకు ఎందుకు పింఛన్ఇవ్వడం లేదని, సీఎంగా కేసీఆర్ రూ.నాలుగైదు లక్షలు జీతం తీసుకుంటుంటే ఆయనతో పాటు జెండాపట్టినోళ్లు, అరెస్టు అయినోళ్లు, జైలుకు పోయినోళ్లు ఎక్కడికి పోవాలని ప్రశ్నించారు. శ్రీకాంత్ చారి తల్లిశంకరమ్మ, తెలంగాణ విఠల్ లాంటి ఉద్యమకారులు ఎటుపోయారని, పిడమర్తి రవి ఎందుకు కేసీఆర్ పక్కన కనిపించడం లేదన్నారు. ఉద్యమంలో అనుకున్నవి కేసీఆర్ చేయకపోవడంతోనే నాలుగేళ్ల క్రితమే ఆయన్ను వదిలిపెట్టి ప్రజల్లోకి వచ్చామని, కేసీఆర్ ను మార్చాలన్నదే ప్రధాన లక్ష్యమని, ప్రజలు కూడా అదే కోరుకుంటున్నందున పార్టీలో చేరిన తర్వాత కార్యాచరణ, ఉద్యమం మొదలు పెడతామన్నారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చేడె మహేందర్, ఎర్రబెల్లి కృష్ణ, చిరుమర్తి రాజు, బండి మధు, చుక్క శ్రీకాంత్, తొంట నరేష్, సురేష్, నోముల రమేష్, బందెల రవి తదితరులు ఉన్నారు.

# కెసిఆర్ తోనే గ్రామాలలో మంచినీళ్ల పండుగ




**చండూర్, జూన్ 18( మనం న్యూస్ ) :** గట్టుపల్ మండలం తెరట్టుపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈరోజు ఘనంగా మిషన్ భగీరథ ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో మంచినీళ్ల పండగ కార్యక్రమం వాటర్ ట్యాంక్ దగ్గర జరిగింది ఈ సందర్భంగా ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గొరిగే సత్తయ్య మాట్లాడుతూ గ్రామాలలో ఇప్పటివరకు ఏ ప్రభుత్వము చేయనటువంటి కార్యక్రమం అని తెలిపారు గతంలో ప్రత్యేక తెలంగాణ రాకముందు ఉమ్మడి రాష్ట్రంలో మంచినీళ్ల కొరకు చేతిపంపులు బోరు బావుల వద్ద లైన్లలో నిలబడి మహిళలు చాలా ఇబ్బందులు పడినారు కానీ 2014 తర్వాత ముఖ్యమంత్రిగా కేసీఆర్ గారు అయిన తర్వాత మహిళల బాధలు కళ్లారా చూసిన ముఖ్యమంత్రి ఈ బాధలు పోవాలంటే ఈ విషపు నీళ్లు పోవాలంటే కృష్ణా జలా తో మాత్రమే ఫ్లోరిన్ సమస్య పూర్తిగా పారద్రోలు వచ్చునని ఉద్యమం సందర్భంగా తెలుసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకంతో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పల్లెలకు మంచినీళ్లను ఇచ్చి ఫ్లోరిన్ సమస్యను అట్లాగే మంచినీటి సమస్యను ఊర్లలో లేకుండా చేసిన ది ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమేనని తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబరు వరకాల అశోక్ స్పెషల్ ఆఫీసర్ మదర్ హుస్సేన్ గ్రామపంచాయతీ కార్యదర్శి శివ బరిగల రవి ఆశా వర్కర్ జ్యోతి అంగన్వాడి టీచర్ ఉషారాణి గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# కుర్మేడ్లో ఘనంగా తెలంగాణ శతాబ్ది ఉత్సవాలు




**చింతపల్లి జూన్ 18(మనం న్యూస్):** చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామంలో గ్రామ సర్పంచి రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ శతాబ్ధి ఉత్సవాలు ఘనంగా నిర్వహించున్నారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.....గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ తాగునీరు, మురికి కాల్వల నిర్మాణ పనులతో పాటు, వీధీ దీపాల నిర్వహణ సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేశామనిఆమె తెలిపారు. రెండవ వార్డులో తాగునీటి గురించి ప్రజలకు వివరించారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయంలోప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి పి.జంగయ్య, కార్యదర్శి వంశీ, వార్డు సభ్యులు ఆయోధ్య, రాములు, సీహెచ్.పార్వతమ్మ, కో-ఆప్షన్ సభ్యులు వెంకటమ్మ, లక్ష్మయ్య, పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బ్యాట్మెంటన్ పోటీలకు సుశాంత్‌గౌతమ్ ఎంపిక

**హుజూర్‌నగర్, జూన్18,మనంన్యూస్:** ఆగస్టు, సెప్టెంబర్‌లో జరగబోయే రాష్ట్రస్థాయి బ్యాట్మెంటన్ జూనియర్ విభాగంలో రాష్ట్రస్థాయి అండర్ 15,17బాలబా లికలకు ఆదివారం నల్గొండ, సూర్యాపేట జిల్లాల క్రీడాకారులను పోటీ ఎంపికకు మిర్యాలగూడ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన బ్యాట్మెంటన్ పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అండర్ 15 జూనియర్ బాలుర విభాగంలో హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన జక్కుల సుశాంత్‌గౌతమ్ ఎంపికైనాడు. గౌతమ్ ఎంపిక పట్ల ఉమ్మడి జిల్లా బ్యాట్మెంటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి తోట రంగారావు, డీఎస్ఏ కోచ్ రామకృష్ణలు అభినందించి మెడల్ బహుకరించారు. అతను ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు, స్నేహితులు, పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.



# కబ్జా కోరల్లో అన్యాక్రాంతం అవుతున్న అర్బన్ కాలనీ స్మశాన వాటిక స్థలం



**భువనగిరి, జూన్ 18 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీ లో 1వ,15వ,16వ కి చెందిన స్మశాన వాటిక స్థలాన్ని తగ్గించేసి నిర్మిస్తున్న ప్రహరీ గోడ పునర్నిర్మాణం కోసం గతంలో ఉన్న జాగలో యధావిధిగా నిర్మించాలని అర్బన్ కాలనీ ప్రజలు కలిసి కబ్జా కి గురైన స్థలం లో బోర్డు నాటి ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. కబ్జా జరిగిన స్మశాన వాటిక స్థలాన్ని తగ్గించి వెంచర్ చేసి ఒక కోటి రూపాయలు లావాదేవీలు జరపడానికి 15వ వార్డు కౌన్సిలర్ నాజియ రెహమాన్ భర్త గంటెపాక జంగయ్య అలియాస్ జాంగిర్ ప్రయత్నిస్తున్నారని, గత సంవత్సరం అక్టోబర్ నెలలో మున్సిపల్ కార్యాలయం ముందు ఈ సమస్య పై నిరసన వ్యక్తం చేసి వినతి పత్రం అందజేసినా ఎలాంటి స్పందన లేదని, తిరిగి మళ్లీ స్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేసి హద్దు లో కట్టాల్సిన స్థలం లో సగం స్థలం కబ్జా చేసి రాత్రికి రాత్రి గోడ పిల్లర్లు నిర్మించారని, ఈ స్థలాన్ని కాపాడాలని కాలనీ వాసులు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం నుండి దీర్ఘకాలిక పోరాటం చేపడతామని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యకి ముఖ్య కారకులు 15వ వార్డు కౌన్సిలర్ భర్త గంటెపాక జంగయ్య ప్రత్యేకంగా నాయకత్వం వహిస్తున్నారని, కబ్జా చేసిన స్థలాన్ని తిరిగి ఇవ్వకపోతే కాలనీ వాసులు ప్రత్యేక్షంగా దాడులు చేస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేటి నుంచి రోజు స్మశాన వాటికలో టెంటు వేసుకొని నిరసన కార్యక్రమాలు చేపడతామని కాలనీ ప్రజలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి అనిల్ కుమార్, తల్లపెల్లి రాజు, చెక్క ముత్యాలు, వస్తువుల అభిలాష, బట్టు నర్సిహ్మా, భాస్కర్, సతీష్, పవన్, రమేష్, సాయి, గణేష్, రమేష్, సంతోష్, నాగరాజు, రామస్వామి, అశోక్ బాబు, అభినయ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫాదర్స్‌డే సంబురాలు



**చింతపల్లి జూన్ 18(మనం న్యూస్):** ఫాదర్స్‌డే దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని చింతపల్లి మండలంలోని వెంకటేశ్వరనగర్(మాల్)కు చెందిన పూరే లక్ష్మణ్ శ్రీదేవీ స్వగృహంలో ఆదివారం ఫాదర్స్‌డే వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు పూరే యాదయ్య, పార్వతమ్మ దంపతులను వారి కుమార్లు లక్ష్మణ్, శ్రీనివాస్ సన్మానించి కేక్ కోసిశుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో తల్లిదండ్రులే దేవుళ్లుగా భావించి వారి అనుగ్రహం ప్రతి ఒక్కరూ పొందాల్సిన అవసరం ఉందన్నారు.

# ఐఐటి అడ్వాన్స్డ్ ఫలితాలలో రేస్ ప్రభంజనం

**కోదాడ,జూన్ 18మనం న్యూస్:**
దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఐఐటి ఇంజనీరింగ్ కళాశాలల ప్రవేశాల కొరకై జరిగిన.అడ్వానస్డ్ ఎంట్రన్స్ ఫలితాలు ఆదివారం గౌహతి ఐఐటి విడుదల చేసింది. ఈఫలితాలలో కోదాడ రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచి ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన ఉస్తెల సుఖేష్ రెడ్డి 2067 వ ర్యాంక్ , కే మహాలక్ష్మి3009 వ ర్యాంక్,ఎండి సానియా తబ్సం 4411 వ ర్యాంక్,ఎం నంద గోపాల్ 5730,వ ర్యాంక్,యు .అక్షర సమైక్య 5746 వ ర్యాంక్.వై వినయ్ 7270 వ ర్యాంక్ వివిధ కేటగిరీలలో సాధించారు.ఈ సందర్భంగా రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఎంసెట్,మెయిన్స్,నీట్ ఫలితాలలో అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించడమే కాకుండా నేడు జాతీయ స్థాయిలో ఐఐటీ ప్రవేశాల కొరకు జరిగిన అడ్వాన్స్డ్ ఫలితాలలో కూడా అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ర్యాంకులు సాధించినందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ర్యాంకుల సాధనలో కృషిచేసిన అధ్యాపకులను, విద్యార్థులను ప్రత్యేకంగా





అభినందించారు.ఈ కార్యక్రమంలో అకాడమీ ప్రిన్సిపాల్,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ మునగాల మండల అధ్యక్షుడిగా అనంతు శ్రీనివాస్ గౌడ్ నియామకం

**కోదాడ,జూన్ 18 మనం న్యూస్:**
బిఆర్ఎస్ పార్టీ కలకోవ గ్రామ శాఖ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి బీఎస్పీ లో చేరిన అనంతు శ్రీనివాస్ గౌడ్ ను బహుజన్ సమాజ్ పార్టీ మునగాల మండల అధ్యక్షులుగా నియమించడం జరిగిందని బీఎస్పీ కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ పిలుట్ల శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... కోదాడ నియోజకవర్గం లో బహుజన్ సమాజ్ పార్టీ గ్రామ స్థాయిలో రోజు రోజు కు బలోపేతం అవుతుందని ఆయన తెలిపారు.సబ్బండ వర్గాల ప్రజలకు న్యాయం జరగాలి అంటే కేవలం బీఎస్పీ తోనే సాధ్యమవుతుందన్నారు. నూతన అధ్యక్షులు గా ఎన్నికైన అనంతు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...అన్ని రాజకీయ పార్టీలు బిసి,ఎస్సి కులాల ప్రజలను కేవలం ఓటు బ్యాంక్ గా మాత్రమే వాడుకొని వదిలేస్తుందని బహుజన్ సమాజ్ పార్టీ బిసి,ఎస్సి లను నాయకుల తయారుచేస్తుందని ఆయన అన్నారు.బహుజన నాయకు ల స్ఫూర్తి తో ప్రతి ఒక్కరూ బీఎస్పీ లో చేరాలని ఆయన కోరారు.మండల అధ్యక్షులుగా నన్ను నియమించిన కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ పిలుట్ల శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కాచరాజు జయప్రకాష్ సంతాప సభ

**భువనగిరి, జూన్ 18 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని ఎస్. వి హోటల్లో బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కీ.శే.కాచరాజు జయప్రకాష్ సంతాప సభ ఆదివారం బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షులు పాలెం రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ పెద్దలు చందుపట్ల వెంకటేశ్వరరావు, రామ్మూర్తి, రామారావు, పాదరాజు ఉమా శంకర్ రావు, బాలేష్ మాట్లాడుతూ కాచరాజు చేసిన కార్యక్రమాలు నిరాడంబరత, మంచి వ్యక్తిత్వం గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాస్కర రావు, శ్యామ్, విశ్వేశ్వర్ రావు, రామేశ్వర రావు, సూర్యనారాయణ, ఆకవరం రమేష్, శ్రీనివాస్, ఎన్ వి డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# మంచి నీటి శుద్ధి కర్మాగారాన్ని సందర్శించిన బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు

**ఆత్మకూరు(ఎం), జూన్ 18 (మనం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంచి నీరు పండగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం కింద మల్లన్న సాగర్ ప్రాజెక్టు దగ్గర ఏర్పాటు చేసిన మంచి నీటి శుద్ధి కర్మాగారాన్ని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు(యం) మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు ఆదివారం సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు లాగ్గాని రమేష్ గౌడ్, కూరేళ్ల సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, ఆత్మకూరు(యం) పట్టణ ఎంపీటీసీ యాస కవిత, సర్పంచ్ లు కోల సత్తయ్య గౌడ్, నాయిని నర్సింహారెడ్డి, గణగాని మాధవి మల్లేష్ గౌడ్, నాయకులు దొండ పురుషోత్తం రెడ్డి, గణగాని మల్లేష్ గౌడ్, బబ్బూరి రమేష్ గౌడ్, పంజాల శ్రీను, కల్వల అంజయ్య, ఏనుతుల రాములు, బెజ్జరబోయిన మహేష్, నిమ్మనగోటి గణేష్,



యాస మహేందర్ రెడ్డి, బెజ్జరబోయిన లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ముత్తయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**మోత్కూరు, జూన్ 18(మనం న్యూస్) :** మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన కూరెళ్ల ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం. మోత్కూర్ మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ చిప్పల పల్లి మహేంద్రనాథ్, బి ఆర్ ఎస్ జిల్లా యువజన నాయకులు కూరెళ్ల పరమేష్, కూరెళ్ల ముత్తయ్య కుటుంబానికి తక్షణ సహాయం క్రింద క్వింట బియ్యన్ని అందజేశారు అనంతరం కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో బి



ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



**గరిడేపల్లి,జూన్18,మనంన్యూస్:** మండల పరిధిలోని సజ్జాపురంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో ఎస్డిఎఫ్ నుండి మంజూరైన రూ. 10లక్షల రూపాయలతో డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆదివారం సర్పంచ్ చెన్నబోయిన నర్సింహ, మండల అధ్యక్షులు అంజిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యశోధరామారావు, నాగయ్య, వార్డుమెంబర్స్, గ్రామసిబ్బంది పాల్గొన్నారు.

## త్రాగునీటిని వృదా చేయరాదు



**గరిడేపల్లి,జూన్18,మనంన్యూస్:** మండల కేంద్రంలో సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి అధ్యక్షతన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం తెలంగాణ మంచినీటి పండుగ ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామప్రజలతో కలిసి గ్రామపంచాయితీ నుండి వాటర్ట్యాంక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ షేక్. సైదాబీ, కార్యదర్శి రేణుక, వార్డుసభ్యులు మన్నెం రాంరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ సరిత, రాజ్మహమ్మద్, ప్రధాన వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, గ్రామపంచాయితీ సిబ్బంది, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గురు రాజన్ దేవ్ జి మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు



**మిర్యాలగూడ, జూన్ 18 (మనం న్యూస్):**
శ్రీ గురు రాజన్ దేవ్ జి మహారాజ్ 417 వ జయంతి వేడుకలను ఆదివారం స్థానిక శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ముఖ్య అతిదిగా పాల్గొన్నారు.సిక్కు వంశ పెద్దలు వారి ఆచారం ప్రకారం భాస్కరరావు కి తలపాగా కట్టి మెడలో సాంప్రదాయ కండువాతో సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాకముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ అందరి అభివృద్ధికి తోడ్పడుతున్నారని తెలిపారు.రానున్న కాలములో వారికి అండగా ఉండి మరిన్ని సంక్షేమ పథకాలు అమలు లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమములో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్,కౌన్సిలర్ అమృతం దుర్గా సత్యం,మాన్ సింగ్,బౌండ్ హజర్ సింగ్,హుజూర్ సింగ్,పామర్ సింగ్,సిక్కు వంశస్థ పెద్దలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో గౌతమి కళాశాల విద్యార్థుల హవా

**నల్లగొండ, జూన్ 18(మనం న్యూస్ ) :** ఐఐటీ జెఈఈ(అడ్వాన్స్)పలితాల్లో పట్టణంలోని గౌతమి జూనియర్ కళాశాలకు చెందిన విధ్యార్దులు ఉత్తమ పలితాలు సాదించారు.కళాశాల కు చెందిన పి.నవ్య 705,ఆర్.వినాయక్ 1013,డి. రాంప్రసాద్ 1055,యం స్వాతి 5932,వి. ఉమామహేష్ 2749, జి లవకుశ రెడ్డి 3197 వంటి కేటగిరిలో ఉత్తమ ర్యాంకులు సాధించారని కళాశాల నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాలలో వారిని అభినందించి మాట్లాడుతూ గౌతమి కళాశాల విద్యార్థులు ఇంటర్ ,నీట్, ఎంసెట్ ఎన్ఐటిలల్లో ఉత్తమ ర్యాంకులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో ర్యాంకులు సాధిస్తున్నారని తెలిపారు. కళాశాల డైరెక్టర్లు చల్ల వెంకటరమణ, కాసర్ల వెంకటరెడ్డి, కొమ్మిడి రఘుపాల్ రెడ్డి, పుట్ట వెంకటరమణ రెడ్డి, కళాశాల అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.



# జేఈఈ అడ్వాన్సుడ్ ఫలితాల్లో ఎస్ఆర్ ప్రభంజనం

– నల్లగొండ క్యాంపస్ విద్యార్థికి అలిండియా 272వ ర్యాంకు

**నల్లగొండ, జూన్ 18 (మనం న్యూస్ ) :** ఆదివారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో నల్గొండ ఖి ఖ విద్యార్థి 272వ ర్యాంకు సాధించడంతో ప్రభంజనం సృష్టించింది. ఆదివారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో నల్లగొండలోని ఎస్ఆర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదివిన సపావట్ దత్తు అలిండియా స్థాయిలో 272వ ర్యాంక్ సాధించాడు. ఇంటర్ లో 100 శాతం ఫలితాలు, నీట్ లో అల్ ఇండియా 252 జేఈఈ లో అల్ ఇండియా 481 వంటి అనేక ఆలిండియా ర్యాంకులు సాధించి ఎస్ఆర్ కళాశాల నల్లగొండ జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థి దత్తును విద్యా సంస్థల చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, నల్లగొండ జోనల్ ఇంచార్జి దోనాల శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ జోనల్ సతీష్ రెడ్డి, ప్రిన్సిపాల్ నాగి రెడ్డి, ఏఓ సరితా రెడ్డి, కళాశాల అధ్యాపకులు అభినందించారు.



# వేములపల్లి లో తెలంగాణ మంచినీళ్ల పండుగ

**వేములపల్లి జూన్ 18 (మనం న్యూస్) :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని మిషన్ భగీరథ సిబ్బంది, గ్రామ పంచాయతి సిబ్బంది, మహిళలు, గ్రామస్తులు గ్రామ పంచాయతి కార్యాలయం లో సమావేశం ఏర్పాటు చేసి మంచినీళ్ల పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిషన్ భగీరథ ఏ.ఈ చిన్ని నాయక్ మాట్లాడుతూ మండలాల్లో, గ్రామాల్లో తీవ్ర మంచినీటి సమస్య ఉండేదని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక తాగునీటికి ప్రాధాన్యత ఇచ్చి మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడం జరుగుతుందన్నారు.మిషన్ భగీరథ నీళ్లు తాగడం వల్ల ఎలాంటి కాళ్లు, కీళ్ల నొప్పులు రావని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అజ్మీరా దేవిక , సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్ , పంచాయతి కార్యదర్శి గజ కంటి శ్రవణ్ కుమార్, గ్రామ పంచాయతి సిబ్బంది, ఉప సర్పంచ్ పద్మ శేఖర్ రెడ్డి, ఏపిఎం హనొక్ , వి బి కే లు , లడ్డు శ్రీను, కదురు సాగర్, గుండెబోయిన లక్ష్మయ్య , పుట్టల పొలు , శ్రీనివాస్ రెడ్డి,, గ్రామస్తులు పాల్గొన్నారు.




# ఆర్థిక సహాయాన్ని అందించిన వైస్ ఎంపీపీ ఉమా బాల నరసింహ

**వలిగొండ, జూన్ 18 (మనం న్యూస్):**

వలిగొండ మండలం సంగం గ్రామంలో మరణించిన ఎస్.కె నాగులు కుటుంబానికి ఆదివారం వైస్ ఎంపీపీ బాత రాజు ఉమా బాల నరసింహ 5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దం సంజీవరెడ్డి, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు దుబ్బ బిక్షపతి, తాడూరి శంకరయ్య, వరికుప్పల నరసింహ, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తిరుమలగిరిలో జరిగే కేటీఆర్ సభను విజయవంతం చేయండి

--బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్



**మోత్కూర్, జూన్ 18(మనం న్యూస్) :** ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం ఈ నెల 24 న తిరుమలగిరి లో జరిగే కేటీఆర్ సభను విజయవంతం చేయాలనీ మోత్కూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోన్నెబోయిన రమేష్ కోరారు మోత్కూర్ మండల మరియు మున్సిపాలిటీ నుండి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలి రేపటినుండి అన్ని గ్రామాలలో అన్ని వార్డులలో ఎక్కడికి అక్కడ మీటింగ్లు పెట్టుకొని తిరుమలగిరి సభకు మోత్కూరు మండలం నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

## లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ధరఖాస్తు గడువు తేదీని పెంచాలి

ముున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు..



**కోదాడ,జూన్ 18మనం న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం చేతివృత్తులు,కుల వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేసే పథకానికి చివరి తేదీ గడువుని పెంచాలని కోదాడ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు ఆదివారం పత్రిక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ పథకం ద్వారా లబ్ధి పొందే లబ్ధిదారులకు జూన్ 6 నుండి జూన్ 20వ తారీకు వరకు మాత్రమే లబ్ధిదారులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు పెట్టుకునే అవకాశం కల్పించిందని,కానీ సాంకేతిక సమస్యల వలన రెండు రోజులు సర్వర్ పనిచేయకపోవడం వలన లబ్ధిదారులు తమ దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా పంపలేకపోవడం జరిగిందని ప్రభుత్వము సంబంధిత ఉన్నతాధికారులు ఈ పథకానికి సంబంధించిన చివరి తేదీని పొడిగించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరుతున్నట్లు ప్రకటనలో తెలిపారు.ఆన్లైన్ లో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆయన కోరారు.

## పోచమ్మ తల్లిని దర్శించుకున్న చెన్న మహేష్



**భువనగిరి, జూన్ 18(మనం న్యూస్):** 17వ వార్డ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చెన్న మహేష్ నూతనంగా ప్రతిష్టించిన పోచమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలేరు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.